

కార్మిక వ్యతిరేక మోదీ విధానాలకు చరమగీతం

మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 08 మే, 2024 | పేజీలు : 5

# ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కే ఉంది



### కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేస్తాం... ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**ప్రజాపక్షం /మునుగోడు :** కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందు పరిచిన ప్రతి గ్యారెంటీని మా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు ఎంఎల్‌ఏ భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మునుగోడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని బట్టి విక్రమార్క మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ హామీలను అన్నింటిని అమలు చేసినందునే రాష్ట్రంలో ఓట్లు అడిగి నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి ని ఏ విధంగా ఆదరించి గెలిపించారో అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్ని పార్లమెంటు స్థానాలు కైవసం చేసుకుంటే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు ఎంఎల్‌ఏ రాజగోపాల్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నా వెన్నంటే ఉండి నాకు మనోధైర్యాన్ని కల్పించేవాడని గుర్తు చేశారు. ఆయన మనసు చాలా గొప్పదని కార్యకర్తలకు అండగా ఉండే గుణవంతుడని ఆయన కొనియాడారు. అతి త్వరలో మునుగోడు నియోజకవర్గ ప్రజలు త్వరలోశుభవార్త వింటారని అన్నారు.. ఈ కార్యక్రమంలో సినీ నటుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండ్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, నారా బోయిన రవి ముదిరాజ్,ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, గుత్తా ఉమా, మర్రిగూడ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి,నాంపల్లి జెడ్పిటిసి వెంకటేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌ను మంత్రి పదవి అడగలే.. ప్రాంత అభివృద్ధినే కోరా

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

వివరాలు మెయిన్‌లో...

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి



మెయిన్‌లో...

# ఓటు.. పౌరుల ప్రాథమిక బాధ్యత

### కలెక్టర్ హనుమంతు కె.జండగే



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** ఓటరు ప్రాథమిక బాధ్యతగా మే 13న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు చైతన్యం కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఓటు వేయడం ప్రాథమిక బాధ్యత అని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులు ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫోటోతో కూడిన బ్యాంక్ పాస్ బుక్, పోస్టాఫీసు పాస్ బుక్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సెక్టార్లలో పనిచేసే ఉద్యోగి గుర్తింపు కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ బుక్, ఆర్.జి.ఐ., ఎన్.పి.ఆర్. క్రింద పంపిణీ చేసిన స్మార్ట్ కార్డు, ఎం.పి.లు, ఎం.ఎల్.లు, ఎం.ఎల్.సిలకు అధికారికంగా విడుదల చేసిన గుర్తింపు కార్డులు పోలింగ్ కేంద్రంలో చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సలహాలు, సూచనల కోసం ఓటరు సహాయక కేంద్రం టోల్ ఫ్రీనెంబరు 1950 వినియోగించుకోవాలని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 13 వ తేదీ పోలింగ్ రోజున ఒక గంట ఎన్నికల సమయాన్ని పొడిగించిందని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ సమయమని తెలిపారు. కార్యక్రమంలో స్వీప్ ప్రచార కార్యక్రమాల నోడల్ అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, వివిధ విభాగాల నోడల్ అధికారులు, యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సుర్వంగ శివలింగం, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



### కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఆర్‌డిఓలు, ఇంజనీరింగ్, స్పెషల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున పట్టణం, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని, రాగల 15 అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్పెషల్ అధికారులు మున్సిపాలిటి పరిధిలో వారికి కేటాయించిన వార్డుల ప్రకారం ప్రతి ఇంటిని సందర్శించి అభిప్రాయాలను స్వీకరించి నివేదికల ఇవ్వాలన్నారు. మఠంపల్లి, కృష్ణాపురం డబ్ల్యూటిపిల ద్వారా 90 ఆవాసాల గ్రామాలకు తాగునీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రతతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడితే గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోని ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, జెడ్‌పి సిఈఓ వివి అప్పారావు, ఆర్‌డిఓలు వేణుమాధవ్, సూర్యనారాయణ, వి శ్రీనివాసులు, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాసరావు, కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్, రమాదేవి, రామదుర్గారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఆర్‌టిఓ సురేష్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/ఆలేరు** : కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఆలేరు 1వ వార్డు కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు ఎజాస్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్వారపు శంకర్, ఎండి సలీం బాబా, పూర్ణచందర్, పాషా, చింటూ, శివ, మధు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు మండలం గుండ్ల గూడెం సిఎస్ఐ హైస్కూల్లో 19992000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి షీల్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, మధు, వెంకటేష్, దేవేంద్ర, విద్యార్థులు వసుపరి ఐలయ్య, పరమేష్, బయన్న, మధు, బాలకృష్ణ, ఉపేందర్, కిరణ్, పరశురాములు, మాధవరెడ్డి, సరిత, స్వప్న, సత్యలక్ష్మి, రేణుక, జ్యోతి, రాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగంపై అవగాహన



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు మండల సమైక్య కార్యాలయం అందు మండల ఏపీఎం మీనా ఆధ్వర్యంలో మహిళలకు స్లీప్ 2024 కార్యక్రమంలో ఓటు వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీసీ సరస్వతి, విబికేలు కళ్యాణి, పావని, కీర్తన, మంజుల, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టులో కాంగ్రెస్ ప్రచారం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి** : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండలంలోని చెరువు గట్టు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తూ,అలాగే ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల దగ్గరకు వెళ్ళి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టి,ఉపాధి కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి, భువనగిరి నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో చెర్వుగట్టు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్,మాజీ చైర్మన్,మాజీ వార్డ్ నంబర్స్,మాజీ ధర్మకర్తలు,పిఎసిఎస్ డైరెక్టర్స్,నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తింపుకార్డుతో ఓటును వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ** : పార్లమెంటు ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం అనువర్తించిన గుర్తింపు కార్డులలో ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు ,బ్యాంకు ,లేదా పోస్ట్ ఆఫీస్‌లు ఫోటోతో సహా జారీ చేసిన పాస్ బుక్ , కేంద్ర కార్మిక శాఖ ద్వారా జారీ చేయబడిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఆర్జిఐ ఎన్ పి ఆర్ కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్ పోర్ట్, ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సెక్టర్ అండ్ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు వారి ఉద్యోగులకు జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు, ఎంపీ ,ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలకు జారీచేసిన అధికారిక గుర్తింపు కార్డు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ జారీచేసిన యూనిక్ దివ్యాంగ కార్డులలో ఏదో ఒకదానిని గుర్తింపుగా చూయించి ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## కార్మికుల సంక్షేమానికి కృషి : ఎంపి అభ్యర్థి చామల



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షపాతి అని భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యాలు అన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధి యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లొజివ్స్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను మంగళవారం చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి మాట్లాడారు. కంపెని ఉద్యోగుల పనులు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతర భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, పేదల సంక్షేమంతో పాటుగా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు సీస మనోహర్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎంఎల్‌సి నామినేషన్ వేసిన బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్



**ప్రజాపక్షం/నల్లగొండ** : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. మంగళవారం 14 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ములుగు రెవెన్యూ అదనపు కలెక్టర్, పట్టభద్రుల నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్ జి కు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసినవారిలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేష్, తెలంగాణ సకల జనుల పార్టీ నుండి నందిపాటి జానయ్య, అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ నుండి ఈడ శేషగిరిరావు, శ్రమజీవి పార్టీ నుండి జాజుల భాస్కర్ , యువతరం పార్టీ నుండి బండారు నాగరాజులు నామినేషన్ వేయగా స్వతంత్ర అభ్యర్థులు అయితగోని రాఘవేంద్ర, పిడిశెట్టి రాజు , పూజారి సత్యనారాయణ, మారం వెంకట్ రెడ్డి , గుగులోతు బీమా, డాక్టర్ పెంచాల శ్రీనివాస్, కంటే సాయి, దైద సోమ సుందరం , అల్వాల కనకరాజు దాఖలు చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు గడువు పెంచాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ** : రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఓటు వేసేందుకు ఈనెల 8న గడువు ఉన్నందున ఈనెల 10 వరకు పెంచాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ కోరారు మంగళవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ 8న ఉద్యోగులకు మూడవ విడత ఎన్నికల శిక్షణ ఉన్నందు దాంతో శిక్షణకు వెళ్లే ఉద్యోగులకు ఓటు వేసే అవకాశాన్ని కోల్పోతారని అన్నారు. ఎన్నికల కమీషన్ ఈనెల 10 వరకు ఉద్యోగులకు పోస్టల్ ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని లేకుంటే ఉద్యోగులు తమ ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకుంటాం



**ప్రజాపక్షం/సూర్యాపేట(ఆత్మకూర్ ఎస్)** : ఈదురు గాలులతో రెండు రోజుల ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని ఇస్తాపురం గ్రామ స్టేజీ సమీపంలో ధ్వంసమైన చేనేత పవర్ లూమ్ షెడ్‌ను మంగళవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డితో కలిసి పరిశీలించారు. చేనేత కార్మికులు మానుపురి భిక్షం, సత్యనారాయణలను పరామర్శించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. జరిగిన నష్టాన్నికి ప్రభుత్వం నుండి పరిహారం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## ఎయిర్‌టెల్ టవర్ తొలిగించాలని ఎంపిడిఒకు వినతి

**ప్రజాపక్షం/చండూరు** : మండల పరిధిలోని ఉడుతలపల్లి గ్రామంలోని విజిఎల్ గార్డెన్‌లో అక్రమంగా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ టవర్‌ను తొలిగించాలని కోరుతూ మంగళవారం గ్రామ ప్రజలు చండూరులోని ఎండిపిఓ కార్యాలయంలో ఎంపిడిఓను కలిసి వినతిపత్రంను అందజేశారు. ఉడుతలపల్లి గ్రామ ప్రజలకు ఎయిర్‌టెల్ టవర్ వలన ప్రమాదకరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలుపగా సానుకూలంగా స్పందించిన ఎంపిడిఓ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి టవర్‌ను తొలిగించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని గ్రామ ప్రజలు తెలిపారు.

## నడ్డను కలిసిన సత్యంగౌడ్

**ప్రజాపక్షం/చండూరు** : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం చౌటుప్పల్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డను బిజెపి చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోమటి వీరేశం, సోమ నర్సింహ్మా, భూతరాజు శ్రీహరి, బొబ్బిలి శివ, దుస్స గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలోని నాంచారి పేట మాజీ సర్పంచ్ పైళ్ల వినోద సుధాకర్ రెడ్డితో పాటు మరో వంద మంది బిఆర్ఎస్ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి ఆద్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు తథ్యం

**ప్రజాపక్షం/ఆలేరు** : భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల గెలుపు ఖాయమని ఓబిసి రాష్ట్ర కమిటీ మెంబర్ ఎగిరి శ్రీశైలం సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూకంటి సంపత్, ముదిగొండ శ్రీకాంత్, భార్గవ్, జానకిరామ్, సిద్ధులు, నవీన్, మల్లేష్, కిరణ్, ఆంజనేయులు, నితీష్, నాగరాజు, మధు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసి ముద్దయిన రైతుల కష్టం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : అకాల గాలి వానలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి ముద్దయ్యి విక్రయించే వరకు తిప్పలు తప్పవన్నట్లు ఉంది రైతన్న పరిస్థితి. మంగళవారం సాయంత్రం ఈదురు గాలితో కూడిన వర్షం విరుచుకు పడింది. పట్టణ కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం గాలికి చెదిరిపోకుండా, వర్షంలో తడవకుండా పట్టాలు కప్పుతూ రైతులు బిక్కుబిక్కుమంటూ పడరాని పాట్లు పడ్డారు రైతులు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చి కొనుగోలు కేంద్రాల్లో కాంట వేసేదాక రైతుల కష్టాలు అంతా ఇంతా కాదు. వరుణిడి ధాటికి ధాన్యం ఎక్కడ వరద పాలౌవుతుందోనని తీవ్ర ఆందోళన చెందుతూ అన్నమో రామచంద్ర అని కొనుగోలు కేంద్రాల వద్ద వర్షంలో తడుస్తూ పడే బాధ వర్ణాతీతంగా ఉంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి నష్టం జరగకుండా చేయాలని రైతులు కోరుకున్నారు. రెండు నెలలుగా భానుడి భగ భగ మండే ఎండలతో అల్లాడిన ప్రజలకు ఒక్కసారిగా వాతావరణం గాలి వానతో చల్లబడడంతో సాధారణ ప్రజలు ఊపిరి పీల్చుకొని కాస్త ఉపశమనం దొరికినట్లు అయింది.

## బూర గెలుపుకై పని చేయాలి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : రాష్ట్రంలో 65 శాతం ఉన్నటువంటి బీసీల ఓట్లు 120 కుల సంఘాలు బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పని చేయాలని బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బిజెపి పార్టీ బలపరిచిన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కి మద్దతుగా మంగళవారం ఎస్వీ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి పట్టణంలో బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాలు అన్ని బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పూర్తి మద్దతు ప్రకటిస్తూ తెలిపారు. ఓటు ద్వారా బీసీల సత్త నిరూపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. దున్నపోతుకు గడ్డి వేసి బర్రెకు పాలు పింత ఏ విధంగా అయితే ప్రయోజనం ఉండదు మన ఓట్లు మనకు వేసుకోకుండా వేరే అగ్రకులాలకు వేస్తే కూడా ప్రయోజనం ఉండదు అన్నారు. ఈ సమావేశంలో బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు బైరి శేఖర్, యువత రాష్ట్ర అధ్యక్షులు రాజు ముదిరాజు, దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, నాయకులు పిట్టల అశోక్, మాటలు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో మోడీ ఏం చేశారో చెప్పాలి



ప్రజాపక్షం/కోదాడ : గత పదేళ్ల కాలంలో మోదీ ప్రజలకు ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని, హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలు పెంచే రాజకీయాలు చేస్తున్నారని టిపిజేఏసి చైర్మన్ రాయపూడి వెంకటేశ్వరరావు( చిన్ని) అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టిపిజేఏసి ఆధ్వర్యంలో మోడీ చేసిన నిరంకుశ ప్రజావ్యతిరేక పాలనను అవినీతి ప్రశ్నించాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలో దించి ప్రజలకు కనీస స్వేచ్ఛ లేకుండా చేసినటువంటి బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 10న టిపి జేఏసి ఆధ్వర్యల పట్టణంలోని లాల్ బంగాల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా టిపి జేఏసీ కన్వీనర్ ముత్తవరపు రామారావు మాట్లాడుతూ పది సంవత్సరాల్లో భారత దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాలా తీసిందన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాల్సింది పోయి ప్రజలను పక్కదారి పట్టిస్తూ మూడవసారి మోదీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారన్నారు. వారి ప్రయత్నాన్ని ప్రజలు గమనించి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ముత్యాలు మాట్లాడుతూ విద్యా,వైద్యం, వ్యవసాయం, కార్మిక రంగాలలో బిజెపి విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.కార్యక్రమంలో టిపి జేఏసీ నాయకులు జివినల్ రెడ్డి, వక్కవంతుల నరసరావు, ఉదయగిరి, లతీఫ్, కోటయ్య, డివిన్ స్వామి, పాముల భాస్కర్, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌ను గెలిపించాలి : మాజీ మంత్రి



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల అనంతరం కెసిఆర్ పని అయిపోయిందని అనుకున్నవారందరూ కెసిఆర్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే భయపడి పోతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల అభ్యర్థి రాకేష్ నామినేషన్ వేసిన సందర్భంగా స్థానిక లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన సభలో జగదీష్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామలే కెసిఆర్ కు ఎందుకు ఓటు వేయాలో స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.కెసిఆర్‌కు వ్యతిరేకంగా మోదీ, రేవంత్‌రెడ్డి ఒకటిగానే ఉన్నారని అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని గెలిపించేందుకు మోదీ సహకరిస్తే ఈ ఎంపి ఎన్నికల్లో మోదీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడన్నారు. బిఆర్ఎస్ నే కొన్ని చోట్లా కాంగ్రెస్ తో మరీ కొన్ని చోట్లా బీజేపీ తో తలపడుతుంది. జనగాం ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎంఎల్‌సి స్థానం ఎప్పుడైనా బిఆర్ఎస్‌దే అన్నారు. పార్లమెంటు ఎన్నికల సభలు రేవంత్‌రెడ్డి ఎన్ని పెట్టినా జనం లేక విల విలపోతున్నాయని, కెసిఆర్ మీటింగ్‌ల కోసం జనం ఎదురు చూస్తున్నారన్నారు. మండలి ఉప ఎన్నికల్లో రాకేష్‌ని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. రాకేష్ మాట్లాడుతూ నల్లగొండ ప్రజలంతా చైతన్యానికి నిదర్శనమని అన్నారు. శాసన మండలి ఎన్నికల్లో తనకు టికెట్ ఇచ్చిన కెసిఆర్‌కు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఒక్క అవకాశమిచ్చి గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన పోరాడుతానని అన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి తాత మధు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎంఎల్ఏలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్, సందీప్‌రెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డి, తదితరులున్నారు.

## కాంగ్రెస్ గెలుపుకై ప్రచారాల జోరు!

ప్రజాపక్షం/హాలియా : పార్లమెంట్ ఎన్నికలకు సమయం సమీపిస్తుండడంతో వివిధ పార్టీల నాయకులు తమ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచార జోరు పెంచాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవిధంగా ప్రచారం చేస్తారో ఆ స్థాయిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాన్ని మరింత చేశారు. దీనిలో భాగంగా మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రచార జోరు ఊపందుకుంది. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా సాగర్ నియోజకవర్గం చెందిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్న కుందూరు రఘువీర్ రెడ్డి కావడంతో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచారం చేపడుతున్నారు. సాగర్ నియోజకవర్గం నుంచి ఒక లక్ష మెజారిటీ తగ్గకుండా తమ అభ్యర్థికి ఇవ్వాలని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముంబర ప్రచారం చేపడుతున్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంఎల్ఏ

ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : రోడ్డుపై ఓ వ్యక్తి మూర్ఛ వచ్చి కింద పడిపోవడంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి స్పందించి ఆయన కారులో అతనిని ఏరియా ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈ సంఘటన మంగళవారం భువనగిరిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చౌక్లా తండా గుర్రాల దండి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ భువనగిరి పట్టణంలోని ఆర్బి నగర్ చౌరస్తాలో మూర్ఛ వ్యాధితో ద్విచక్ర వాహనం నుండి కింద పడిపోయాడు. ప్రచారంలో భాగంగా అక్కడికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధితున్ని వెంటనే తన సొంత వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి చిన్న నాయక్ ను పిలిపించి బాధితుని ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు.



## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఓటు హక్కు వినియోగించుకోవడం ఒక సామాజిక బాధ్యతగా భావించాలని ఓటర్లను చైతన్యం చేసేందుకు నేడు(బుధవారం) జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం వెబెక్స్ ద్వారా జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలలో చైతన్యం తీసుకవచ్చేందుకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యత అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు ఎవ్వరు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లఘించరాదని, కేటాయించిన ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

## అంతరంగ భావాలకు అక్షర రూపం ఆత్రేయ



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : అంతరంగ భావాలకు అక్షర రూపం ఆత్రేయ అని ప్రముఖ వ్యాపారవేత్త గండూరి శంకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో శ్రీ జ్ఞాన సరస్వతి సంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో ఆత్రేయ 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్రేయ సరళ పదాలతో 1400 గీతాలు రచించి జీవిత వేదాంతాన్ని సమాజానికి అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణారెడ్డి, బ్రుఇ వెంకటేశ్వర్లు, గుండారమేష్, సరిత, సుజాత, అబ్రహం, లక్ష్మీనారాయణ, కల్లూరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎండి జహంగీర్‌ను గెలిపించండి

ప్రజాపక్షం/మోటకొండూర్ : ప్రజా ఉద్యమ నేత ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు అధిక మెజారిటీతో గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మండలంలోని వర్టూర్‌లో భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం చేస్తూ, ఉపాధి హామి కూలీలను కలిసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి రాంనర్సయ్య, మండల నాయకులు వంగపల్లి సాయిలు, పార్టీ సభ్యులు లక్ష్మీ, చంద్రకళ, జయమ్మ, ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్ : మండలంలోని యల్లాపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ నాయకులు మాజీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బద్దెల వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, సురిగే లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రావులపాటి పెద్ద సైదులు, పార్టీలో చేరిన నాయకులు రావులపాటి సైదులు, నడ్డి గంగయ్య, సల్ల శ్రీను ,పెద్ద బోయిన బిక్షం ,పెద్ద బోయిన గోవిందు ,రావులపాటి ప్రసాదు, రావులపాటి మధు, ఆవుల కోటయ్య, మండల అంజయ్య , పెద్ద బోయిన బిచ్చాలు, రాయనబోయిన శంకర్, కంసాని పెద్ద సైదులు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## జహంగీర్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి :** కష్టజీవుల హక్కుల కోసం పోరాడే భువనగిరి సిపిఎం ఎంపి అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న బిజెపినికి ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. బిజెపి ప్రభుత్వం ఇష్టానుసారంగా డిజీల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చుతామని నాయకులు వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వెల్పుల వెంకన్న, కడెం లింగయ్య, కడారి లింగయ్య, సోమయ్య, రాయల రాజకుమార్, సోమయ్య, సత్తయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖాయమైన చామల గెలుపు



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** భువనగిరి పార్లమెంటు సీటు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, చామల గెలుపు ఖాయమైందని ఓబిసి సెల్ రాజపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్ అన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సూచనలతో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చామల గెలుపు తోనే భువనగిరి అభివృద్ధి అని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రచారంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు భీమగాని బాలనరసయ్య, మునిగడప కనకయ్య, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య,శాగ నవీన్,కొండపాక మధు,చాడ బంగారి,సార్ల రాములు, పోతరాజు ఎల్లయ్య, కోట ఎల్లయ్య, బడే కరుణాకర్,కోట మల్లేశం,కొమ్ము యాదగిరి, బడే శివ తదితరులు ఉన్నారు..

## అభివృద్ధే ఎంపి అభ్యర్థిని గెలిపిస్తుంది



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రాష్ట్రంలో పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధే భువనగిరి ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్‌ని గెలిపిస్తుందని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరి కొన్ని రోజుల్లో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ముఖ్య కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ దేవరాయ కుమార్, పట్టణ అధ్యక్షులు సీత వెంకటేశం, వంగూరి పెంటయ్య, మక్తాల పోచయ్య, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంధులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని అంధులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంధుల ఓటు వినియోగంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంధులు ఓటు హక్కు వినియోగించుకునేలా సంబంధిత అధికారులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బ్రెయిలీ లిపి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో అంధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఉచిత రవాణ, బూత్‌ల వద్ద సహాయకులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా



వ్యాప్తంగా 96.51శాతం, తుంగతుర్తి నియోజకవర్గంలో 98.21శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వి వెంకటరమణ, బ్రెయిలీ లిపి ట్రైనర్ శ్రీనివాస్, సిడిపిఓలు కిరణ్మయి, శివాని, సాయిగీత, పారిజాత, రూప, హేమ, అంధుల సంక్షేమ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఉపేంద్ర, అంధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లేష్‌ని గెలిపించండి

**ప్రజాపక్షం/చండూరు :** ఈ నెల 13న జరిగె పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ని గెలించాలని బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చామలపల్లి , గుండ్రపల్లి ,తుమ్మలపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలను వివరిస్తూ ,గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం పై వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, ఉపాధ్యక్షుడు కురిపాటి సుదర్శన్, గుండ్రపల్లి ఎంపిటిసి పెందోట వెంకటమ్మ వెంకటయ్య, మేక కరుణాకర్‌రెడ్డి, కాటం దేవేందర్, గుండెల శ్రవణ్, కురుపాటి లక్ష్మయ్య, కాశిమల్ల అనిల్, జక్కల రాములు, అద్దంకి కిరణ్, జక్కల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని ఒక బట్టల దుకాణంలో గుమస్తా అయిన రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాకేష్ (24) ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బట్టల దుకాణంలో పనిచేసి రోజు మాదిరిగానే సోమవారం రాత్రి బట్టల దుకాణంలో పడుకోవడానికి వెళ్ళిన గుమస్తా రాకేష్ యజమాని వచ్చి మంగళవారం ఉదయం 10 గంటలకు షాపు తెరువగా అతను ఫ్యాన్‌కు ఉరి వేసుకొని కనిపించగా యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బాబాయి సంపత్ చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.



## సీతారాంరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** మండలంలోని ఫత్తేపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కుసుమ సీతారాంరెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం సీతారాంరెడ్డి మృతదేహాన్ని రంగారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ సీతారాంరెడ్డి మొదటి నుండి సిపిఎంలో ఉంటూ ఫత్తేపురం గ్రామంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరికొండ శ్రీను,మర్రి నాగేశ్వరరావు, కట్ట మధుబాబు, మామిడి నాగసైదులు, మచ్చ సోమయ్య, మడుపు దేవయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, మేకల సురేందర్‌రెడ్డి, కొనుగంటి రామిరెడ్డి, కొప్పుల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ప్రతీక బిఆర్ఎస్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బిఆర్ఎస్ పార్టీ అని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపురంలో బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్ధి కంచర్ల కృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలపై గళం విప్పేది బిఆర్ఎస్ ఎంపీలే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలను పక్కకు పెట్టిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యలపై గొంతు వినిపించుటకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి చీకూరి రాజారావు, గ్రామశాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్‌మియా, సుందరయ్య, వెంకటరాములు, రాంబాబు, కోటయ్య, నాగసైదులు, వీరబాబు, మౌలాలి,నాగుల్, అక్బర్ పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం వృద్ధురాలు వడ దెబ్బతో మృతి చెందింది. బందువులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు పాత పోస్ట్ ఆఫీస్ ఏరియాలో రావులమ్మ చిన్న కిరాణం కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తుంది. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోవడంతో ఎండలకు తట్టుకోలేక ఆరోగ్యం క్షీణించి గత మూడు రోజులకు ఇబ్బందులు పడుతూ మంగళవారం మధ్యాహ్నం మరణించినట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** రాంనగర్‌బంధంకు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు జిడుగు సత్యం వడదెబ్బ సోకి మంగళవారం మృతిచెందారు. సంఘం నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశబూరు అదే విధంగా రూ.12వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం ఎండ తీవ్రతకు గురై ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ప్రతి సంఘం సభ్యుడు సహాయం అందచేయాలన్నారు. సంతాపం తెలిపిన వారిలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్, మాజీ కార్యదర్శి గోలి యాదగిరి, పట్టణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.నరసింహా, సైదులు, కోశాధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో భారీ వర్షం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన బారీ వర్షం పడింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తడిసిపోయింది. బారీ వర్షానికి వాతావరణం చల్లగా వుంది.

## శాసనమండలి చైర్మన్ పరామర్శ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ మాతృ మూర్తి నాగలక్ష్మి సంతాప సభను మంగళవారం నిర్వహించారు.సంతాప సభకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొని నాగలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, పిసిసి సభ్యులు ఈడ్పుగంటి సుబ్బారావు, ఎన్‌డిసిఎంఎస్ డైరక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, నిజామొద్దీన్, మల్లిఖార్జున్‌రావు, మంజూనాయక్ పాల్గొన్నారు.

## కొమరబండలో కార్డన్ సెర్చ్



**ప్రజాపక్షం/కోదాడరూరల్ :** మండలంలోని కొమరబండలో మంగళవారం కోదాడరూరల్ సిఐ రజితరెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రజితరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం కలగకుండా గ్రామంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఐదుగురు ఎస్ఐలు, 25 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమాఖ్య ఆధ్వర్యంలో మానవహారం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల సమాఖ్య ఆధ్వర్యంలో తుర్కపల్లి కేంద్రం చౌరస్తాలో ఓటరు అవగాహనపై చైతన్యం కల్పిస్తూ మానవహారం నిర్వహించారు. మంగళవారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో అన్నిగ్రామాల మహిళలతో రంగోళి ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. అనంతరం సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వీప్ సీ విజిల్ యాప్, ఎలక్షన్ కోడ్, నిబంధనలు, ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించి చౌరస్తాలో నిర్వహించిన మానవహారంలో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు కొన్నె మౌనిక,ఏపీఎం యాదగిరి, సీసీలు గడిపే బాలనర్సయ్య,కంబాల పరశురాములు,అకౌంటెంట్ ఆపరేటర్ పి లక్ష్మి , షాహిన్,సభ్యులు యాదగిరి,రత్న,సరిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ మద్దతు రఘువీర్‌కే

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక సవేరా హోటల్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి ఎమ్మార్పీఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డి గెలుపుకోసం నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రచారాలను ముమ్మరం చేయాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మే పరిస్థితిలో మాదిగలు లేరని, గతంలో బిజెపి అధికారంలోకి వంద రోజులలో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. మను వాద సిద్ధాంతంతో పనిచేస్తున్న బిజెపి ఎప్పటికీ దళితుల వ్యతిరేక పార్టీనేనని అన్నారు. మాదిగలంతా కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ, కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసి దాస్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ,పుల్లెంల యాదన్న , పల్లెటి లక్ష్మణ్ , కుర్తాల నాగయ్య , తలకొప్పుల గిరి , ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ బలపరిచిన.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజాపక్షం/దేవరకొండ :** సిపిఐ బలపరిచిన నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని మంగళవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డిలు ఎల్లారెడ్డి బావి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నల్లగాసు జాన్‌యాదవ్, మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య, ధనలక్ష్మీ, దేవేందర్, సురేష్‌గౌడ్, రంగారెడ్డి, మాధవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి సిపిఐలోకి చేరికలు



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన గంగలి పర్వతాలు, ఎరుకలి పుల్లయ్యలతో పాటు పది కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి మాతృ సంస్థ సిపిఐ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎంఎల్ఏ పల్లా పర్వత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలు సిపిఐ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గంగలి పర్వతాలు గతంలో సిపిఐ పార్టీ గొట్టిముక్కల గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేశారు.

## బిజెపిలో చేరిన యవకులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి గ్రామం నుండి బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య సమక్షంలో బూత్ అధ్యక్షులు ధ్యానబోయిన ఎల్లయ్య అధ్వర్యంలో గ్రామంలోని యువ నాయకులు పిట్టల ఏమిలేశ్, గొప్ప నాగేంద్రారెడ్డి బిజెపి పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కొక్కొండ లక్ష్మి నారాయణ, ధ్యానబోయిన సత్యనారాయణ, ధ్యానబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో రఘువీర్‌ని గెలిపించాలి



**ప్రజాపక్షం/ హాలియా :** నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ హాలియా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి హాలియాలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తరించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని పార్లమెంట్ కి పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, కుకడాల ఆంజనేయులు, నామిని సుధాకర్, నకిరేకంటి సైదులు, లక్ష్మణ్, గోపిశెట్టి సైదులు, షకీల్, బాబుద్దిన్, ఎడ్ల సోమయ్య, నాగిరెడ్డి, సురభి, నరేందర్, రాము, సునీల్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్, కమిషనర్

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్‌లు పరిశీలించారు. పట్టణంలోని బంగారుగడ్డ ఎంపీపీఎస్, కమ్యూనిటీహాల్, ప్రకాశ్‌నగర్‌లోని ఐదు పోలింగ్ కేంద్రాలను, కృష్ణా కాలనీలోని ఒక కేంద్రం, శాంతినగర్‌లోని ఒక, బాపూజీనగర్‌లో 3 పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించి విద్యుత్, ఫ్యాన్స్, తాగునీరు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వారి వెంట శానిటరి ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.



## పోలింగ్ కేంద్రాల్లో ఎమర్జెన్సీ లైట్స్ ఉండేలా చర్యలు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలతోపాటు ఎమర్జెన్సీ లైట్స్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీవో, ఆర్వో శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ యూసుఫ్ పట్టణంలోని 89 పోలింగ్ కేంద్రాల కోసం తీసుకొచ్చిన ఎమర్జెన్సీ లైట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 8న కేఎన్ఎం కళాశాలలో పీవోలు, ఏపీవోలకు ఆఖరి విడత శిక్షణ ఉంటుందన్నారు. అదేవిధంగా హోం ఓటింగ్‌లో 32 మంది ఓటర్లు ఇంకా మిగిలి ఉన్నారని, వారికి ఈనెల 8న ఓటింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు, జవహర్, సురేష్, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్నలు ఉన్నారు.

## జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రజల పక్షాన నిలిచి, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును ప్రజలు ఆదరించి భువనగిరి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి జహంగీర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని, ఈ ఎన్నిక ధన బలం, ప్రజాబలం మధ్య భువనగిరిలో పోటీ జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. మండలంలోని గోపాలపూర్, కొండాపూర్ తిరుమలాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంటుకు పంపేందుకు గ్రామాలలో రైతులు కార్మికులు, కర్షకులు ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు. భువనగిరి గడ్డపైన సిపిఎం గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని అన్నారు. అన్యాయం జరిగితే పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజల న్యాయం కోసం పోరాడే ఎర్రజెండా పక్షాన నిలిచి ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొక్కొండ లింగయ్య, గడ్డమీద నరసింహ,తూటి వెంకటేశం,దేవరకొండ రాజు, నారం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లేష్ గెలుపుకై ప్రచారం

**ప్రజాపక్షం/ రామన్నపేట :** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకై మండలంలోని ఎన్నారం, ఇస్కిల్ల, ఉత్తటూరు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించార కార్యక్రమంలో నాయకులు పోషబోయిన మల్లేశం, కన్నెబోయిన బలరాం, బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవ రెడ్డి, వేమవరం సుధీర్‌బాబు, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, నరసింహా, సుధాకర్‌రెడ్డి, అక్బర్, స్వామి, శ్రీను, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం ఇండియా కూటమి ప్రచారం



**ప్రజాపక్షం/ వేములపల్లి :** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకిక వాదాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలవాలని ఉద్దేశంతో ఈ పార్లమెంట్ ఎన్నికల ఉద్దేశం అని బిజెపిని గద్దె దించకపోతే ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్నదని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మిత్రపక్షాలైన ప్రజా సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల జరగనున్న ప్రయోజనం గురించి వివరిస్తూ ఎన్నికల గుర్తును సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాలిక్ కాంతరెడ్డి, చిరుమరి కృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, రేగడి రవీందర్ రెడ్డి, రావు ఎల్లారెడ్డి , పుట్టల కృపయ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై పచారం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ చేయి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కాగా ఇటీవల ప్రమాదానికి గురైన 12వ వార్డు భావనారుషి పేటకు చెందిన గుత్తి మధుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, పద్మశాలి వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మాజీ పోచంపల్లి టై అండ్ డై అధ్యక్షులు తడ్క రమేష్‌లు ఆర్థిక సహాయాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నార్లకంటి రామ్ రెడ్డి, రెండో వార్డ్ అధ్యక్షుడు ఇటమోని మహేష్, చప్పిడి చంద్రశేఖర్ రెడ్డి, ఇటమోని నరేందర్, గోదాసు శ్రీశైలం, సిద్ధగోని మహేష్, కొండమడుగు మల్లేష్, భాస్కర్, కొండమడుగు శ్రీకాంత్, బద్దం రాజు, కొండమడుగు బాలకృష్ణ, బండారు బాల్ రెడ్డి, వినోద్ రెడ్డి, రవి, ఒంట్టేరు ఎల్లయ్య, బోదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని కొండాపూర్ గ్రామ మాజి సర్పంచ్ దొంకెనా మల్లేష్ బిఆర్ఎస్ పార్టీని వీడి సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్‌లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కే.నర్సింగ రావు, గోనె చంద్రం, సింగం శ్రీకాంత్, సింగం సురేందర్, శివరాత్రి నర్సింహులు, బర్ల పోషయ్య, తుటి సత్తయ్య, తూటి మహిపాల్, బర్ల ప్రవీణ్, తూటి మహేందర్, దుబ్బాక రాములు, దొంకేనా యాదయ్య, కొన్నే పండరి, దొంకేనా రమేష్, కర్ణాకర్, ఊరటి మల్లేష్, తూటి మహేష్, పాండు, నరేష్, కనకయ్య, బర్ల స్వామి లతో పాటుగా సుమారు 30 మందితో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రములోనే కాదు కేంద్రం లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని కోరారు.